సాక్షి
అనకాపల్లి

ఆదివారం । 1 । జనవరి । 2023



చెరువుల వేనంలో సందడి

చింతపల్లి: లంబసింగి సమీపంలోని చెరువులవేనం కొండకు శనివారం టూరిస్టులు పోటెత్తారు. న్యూఇయర్ వేడుకలు జరుపుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు.

కేజీహెచ్ సూపరింటెండెంట్ నియామకం



విశాఖ: కేజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా డాక్టర్ అశోక్ కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుత సూపరింటెండెంట్ డాక్టర్ మైథిలి శనివారం ఉద్యోగ విరమణ చేశారు.

ఇగ్నోలో ప్రవేశాలు

విశాఖ: ఇగ్నోలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ కేంద్రం సంచాలకుడు డాక్టర్ గోనిపాటి ధర్మారావు తెలిపారు. డిగ్రీ, పీజీ, డిప్లమో, సర్టిఫికెట్ కోర్సుల్లో ఆన్‌లైన్ విధానంలో ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. https:// ignouadmission.samarth.edu.in/ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

న్యూస్‌రీల్

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



కశింకోటలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి అమర్‌నాథ్

కశింకోట: ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. కశింకోటలో శనివారం 2023 పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వాటిని ఉపాధ్యాయులకు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.గోపీనాథ్, కె.విశ్వేశ్వరరావు, కశింకోట, అనకాపల్లి యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తులసీరావు పరిస్థితిపై బూడి ఆరా



ఆనందకుమార్‌తో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

దేవరాపల్లి: విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు ఆరోగ్య పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆరా తీశారు. తులసీరావు ఆరోగ్యం క్షీణించిందని తెలుసుకున్న ఆయన శనివారం హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆడారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులతోపాటు అక్కడే ఉన్న అతని కుమారుడు ఆడారి ఆనంద్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. తులసీరావు త్వరగా కోలుకోవాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆకాంక్షించారు.

కనుమ తీర్థం కోసం బొజ్జన్న కొండ ముస్తాబు



మొక్క నాటుతున్న ఎంపీ సత్యవతి

అనకాపల్లి టౌన్: పర్యాటక కేంద్రమైన బొజ్జన్న కొండను దశలవారీగా అభివృద్ధి చేయనున్నామని ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి చెప్పారు. ఆమె బొజ్జన్న కొండను శనివారం సందర్శించి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనుమ పండగ రోజు జరిగే జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కొండ చుట్టూ ఫెన్సింగ్‌కు రంగులు వేస్తున్నారని, విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని చెప్పారు. పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు నూతన ఆర్వో ప్లాంట్, బాలింతల కోసం బేబీ ఫీడింగ్ రూములు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు రామకృష్ణ, మహోదయ, పొలమరశెట్టి సన్యాసినాయుడు తదితరులు ఉన్నారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నియామకం

అనకాపల్లి టౌన్: జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా కె.జి.వేణిని నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాంబిల్లి, ఎస్.రాయవరం మండలాల్లో నేవీ నిర్వాసితుల ధర్నాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కె.జి.వేణిని నియమించింది.

ఆశల వెలుగుకు ఆహ్వానం

నిన్నటిదాకా మన వెంట వచ్చిన నేస్తం ఇక సెలవంటూ తెరచాటుకు తప్పుకుంది. ఏడాదంతా చేయి పట్టుకు నడిచిన చెలి వీడ్కోలు చెబుతూ కాలం పరదాల మాటున మాయమైంది. ఎన్నో అనుభూతులను, అనుభవాలను పంచి ఇచ్చిన మరో సంవత్సరం బతుకు ప్లాట్‌ఫాంపైనుంచి తరలి వెళ్లింది. నెలలు రోజులై, రోజులు గంటలై, గంటలు నిమిషాలు.. క్షణాలై.. ఓ ఏడాది మన గుప్పెట్లో నుంచి జారి అదృశ్యమై అంతర్థానమైంది. అనంత కాల ప్రవాహంలో పూల పడవలా తరలివెళ్లింది. అయితేనేం.. కాలం జీవనది. అది ఎక్కడా ఆగనిది. అందుకే ఆ రైలు అలా వెళ్లిందో లేదో.. ఈ పడవ అలా మళ్లిందో లేదో.. మరింత అందంగా.. మరింత నవ్వంగా.. ఇంకాస్త వయ్యారంగా.. కొత్త సంవత్సరం రానే వచ్చింది. తన గుప్పెట్లో ఎన్ని రహస్యాలు దాచుకొచ్చిందో.. తన గుండెల్లో ఎన్ని ఊసులు మోసుకొచ్చిందో.. నిన్నూ, నన్నూ నవ్వుతూ పలకరిస్తోంది. అర్ధరాత్రి.. గడియారంలో రెండు ముళ్లు చేతులు కలుపుకొన్న వేళ.. ప్రభవించిన ఈ నూతన వత్సరం వెలుగుల వెల్లువలా దర్శనమిస్తోంది. రాబోయే 365 రోజులూ నీకూ నాకూ అండగా నిలిచి ఉంటానని మాట ఇస్తోంది. ఆనందలోకాల దిశగా అడుగేయమని స్వాగతిస్తోంది. ప్రయాణమన్నాక మలుపులు సహజం. బతుకన్నాక అనుభూతులు అనివార్యం. వెలుగులూ, చీకట్లూ కలిస్తేనే కదా అది జీవితం. నవ్వులున్నాయని ఒకే రోజులో ఆగిపోలేం.. కష్టాలొచ్చాయని కాలానికి దూరం కాలేం. అందుకే పద నేస్తం. ఈ అద్భుత ప్రవాహంలో ముందుకు సాగిపోదాం. ఆనందామృత వర్షిణి పలకరిస్తుందన్న ఆశతో అడుగు ముందుకేద్దాం. ఈ కొత్త వెలుగు ఏడాదంతా ఇలా పులకరింపజేస్తుందన్న విశ్వాసంతో నూత్న సంవత్సరానికి వేడుకగా స్వాగతం చెబుదాం.

వెల్‌కం న్యూ ఇయర్.. హ్యాపీ 2023



వినూత్న స్వాగతం



మాడుగుల రూరల్: సూక్ష్మ కళాకారుడు నెయ్యిదొండ గోపాల్ నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం చెప్పారు. పెన్సిల్ ముల్లు మీద 2023 ఆకారాన్ని చెక్కి ప్రతిభ చాటుకున్నారు. ఆయన ఎం.కోడూరు సచివాలయంలో వలంటీరుగా పనిచేస్తున్నారు.



అనకాపల్లి బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ వేదికపై శనివారం రాత్రి అలరించిన నృత్య ప్రదర్శన

నోరూరిస్తున్న కేక్‌లు



రావికమతం: కొత్త ఏడాది సందర్భంగా కొత్త కొత్త ఆకారాల్లో కేకులు తయారు చేస్తున్నారు. రావికమతం, కొత్తకోట గ్రామాల్లో ఉన్న బేకరీల్లో కొత్త తరహా కేకులు ఆకర్షిస్తున్నాయి. వీణ, సీతాకోక చిలుక, గడియారం ఆకారాల్లో కేక్‌లను తయారు చేశారు.

కొత్త సంవత్సర పింఛన్ కానుక

గత ప్రభుత్వంలో పింఛనుకు దరఖాస్తు చేసుకుంటే పార్టీ నేతల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. కొన్నిచోట్ల ముడుపులు కూడా చెల్లించాల్సి వచ్చేది. మంజూరు ప్రక్రియ వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండేది. ప్రస్తుత ప్రభుత్వంలో పరిస్థితి పూర్తిగా భిన్నం. రాజకీయ పార్టీలతో సంబంధం లేదు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా కొత్త సంవత్సరంలో 6,718 మందికి పింఛను మంజూరు చేశారు. ఆర్థిక భరోసా కల్పిస్తూ కొత్త సంవత్సరంలో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు.

శుభోదయం

- జిల్లాలో 6,718 మందికి కొత్త పింఛన్లు
- 2,21,431కు చేరిన పెన్షనర్ల సంఖ్య
- నేటి నుంచి పంపిణీకి రూ.60.92 కోట్లు విడుదల

తుమ్మపాల/రోలుగుంట: పింఛన్‌దారులకు రోజులు మారాయి. అర్హులందరికీ లబ్ధి చేకూరడమే కాక.. అంచలంచెలుగా పెన్షన్ సొమ్ము పెరుగుతోంది. కొత్త సంవత్సర కానుకగా రూ.250లు పెంచుతూ జనవరి నుంచి రూ.2,750లు చెల్లించనున్నట్టు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. పెరిగిన పింఛన్‌ను గ్రామ, వార్డు వలంటీర్ల ద్వారా ఒకటో తేదీ నుంచి పంపిణీ చేయనున్నారు. జిల్లాలో కొత్తగా 6,718 మందికి పింఛన్ మంజూరైంది. దీంతో లబ్ధిదారుల సంఖ్య 2,21,431 కు చేరింది. వీరికి చెల్లించేందుకు రూ.60.92 కోట్లు మంజూరైంది. ఆదివారం నుంచి 7వ తేదీ వరకు పింఛను వారోత్సవాలు నిర్వహిస్తున్న డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి చెప్పారు.

లబ్ధి పెరిగిందిలా..

జిల్లాలో ప్రస్తుతం 2,14,713మంది పింఛనుదార్లకు రూ.53.67 కోట్లు చెల్లిస్తున్నారు. పెన్షన్ రూ.2,750కి పెరగడంతో ప్రభుత్వంపై రూ.5.36 కోట్ల అదనపు భారం పడింది. జనవరి నుంచి కొత్తగా 6,718మందికి పింఛన్ మంజూరైంది. వీరికి చెల్లించాల్సిన మొత్తం రూ.1.88 కోట్లు. దీంతో లబ్ధిదారుల సంఖ్య 2,21,431కు చేరగా.. వారికి చెల్లించనున్న మొత్తం 60,92,36,250 రూపాయలు.



పింఛన్ అందుకుంటున్న లబ్ధిదారుడు (ఫైల్)

జిల్లాలో వివిధ కేటగిరీల వారీగా పింఛనుదార్ల సంఖ్య

కేటగిరీలు	ప్రస్తుతం	పెరిగినవి
వృద్ధులు	1,42,272	2178
వితంతువులు	57,668	2903
నేత కార్మికులు	2641	10
మత్స్యకారులు	3109	178
ఒంటరి మహిళలు	5771	31
కల్లుగీత కార్మికులు	2235	102
చర్మ కార్మికులు	1016	46

వీరితోపాటు 66మంది డప్పు కళాకారులకు రూ.2750 చొప్పున, 1204 మంది వికలాంగులకు రూ.3 వేల చొప్పున కొత్తగా పింఛన్లు పంపిణీ చేయనున్నారు.

పేదల ప్రభుత్వం



ఇచ్చిన మాట ప్రకారం సీఎం ఈనెల నుంచి పింఛన్ పెంచడం ఆనందంగా ఉంది. నాలాంటి సామాన్యులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. నాయకులు, అధికారుల చుట్టూ తిరగకుండానే నాకు పింఛన్ మంజూరైంది. పేదల ప్రభుత్వమిది.

–కట్టా నూకరాజు, రోలుగుంట

సిఫార్సు లేకుండానే..



నాకు 60 సంవత్సరాలు పూర్తయిన వెంటనే మా వలంటీర్ మోహన్‌ను కలిశాను. పెన్షన్ మంజూరుకు అవసరమైన దరఖాస్తు, ధ్రువపత్రాలు అందజేశాను. ఎవరి సిఫార్సు లేకుండానే కొత్తగా పింఛన్ మంజూరైనవారి జాబితాలో నా పేరు కనిపించింది.

–మద్దు నారాయణరావు, రోలుగుంట

నేటి నుంచి రేషన్ ఉచితం

కందిపప్పు, పంచదార ధరలు యథాతథం

సాక్షి, విశాఖపట్నం : కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సరికొత్త కానుక అందిస్తోంది. చౌక డిపోల ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ఇక నుంచి ఉచితంగా ఇవ్వనుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ కార్డుదారులకు పీఎంజీకేవై ద్వారా ఉచితంగా బియ్యం అందిస్తున్న విషయం తెలిసిందే. ఇకపై రాష్ట్ర ప్రభుత్వం కూడా బియ్యం ఉచితంగా ఇవ్వనుంది. ప్రస్తుతం రేషన్ కార్డుదారులకు కిలో బియ్యం రూ.1కి అందిస్తోంది. ఇకపై లబ్ధిదారులు అది కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. కందిపప్పు, పంచదార మాత్రం ఎప్పటి మాదిరిగానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

సీఎంను కలిసిన 14మందికి రూ.లక్ష తక్షణ సాయం



రెడ్డి రామలక్ష్మి హనీష తల్లిదండ్రులకు లక్ష చెక్కును అందిస్తున్న డీఆర్వో వెంకటరమణ

తుమ్మపాల: నర్సీపట్నం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తమ అనారోగ్య సమస్యలు చెప్పుకున్న 14 మందికి తక్షణ సాయం అందింది. వీరిలో 13 మందికి కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి శుక్రవారం రాత్రే లక్ష రూపాయల చొప్పున చెక్కులు అందించారు. రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన రెడ్డి రామలక్ష్మి హనీష తల్లిదండ్రులకు శనివారం జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ లక్ష రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ చిన్నారి డఫ్ మ్యూటిజంతో బాధ పడుతోంది. ఆమె బధిరురాలు. మాటలు కూడా రావు. పుట్టుకతోనే పాప ఈ వ్యాధితో బాధ పడుతోందని తల్లిదండ్రులు సీఎంకు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు తక్షణ సాయంగా లక్ష రూపాయలు అందించారు.

హోరాహోరీగా రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు



నక్కపల్లిలో హోరాహోరీగా సాగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు

- ఫైనల్స్‌కు వైఎస్సార్ కడప, తూర్పుగోదావరి జట్లు
- నేడు ముగింపు, బహుమతుల ప్రదానం

నక్కపల్లి: రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ సంయుక్త పర్యవేక్షణలో స్థానిక జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో అండర్ - 19 బాల, బాలికల విభాగాల్లో 13 జిల్లాల నుంచి 500 క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండో రోజు శనివారం జరిగిన పోటీల్లో బాలుర విభాగం నుంచి కృష్ణా జిల్లాపై 4-0 తేడాతో పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో విజయనగరంపై 14-0 తేడాతో వైఎస్సార్ కడప గెలుపొందింది. తర్వాత మ్యాచ్‌ల్లో కర్నూలుపై 7-0 తేడాతో చిత్తూరు, గుంటూరుపై 5-0తో అనంతపురం, ప్రకాశంపై 2-1 తేడాతో విజయనగరం, తూర్పుగోదావరిపై 3-0 స్కోరుతో పొట్టిశ్రీరాములు నెల్లూరు, గుంటూరుపై 7-0 స్కోరుతో విశాఖపట్నం విజయం సాధించాయి. బాలికల విభాగం మొదటి సెమీఫైనల్‌లో ప్రకాశంపై 2-0 తేడాతో వైఎస్సార్ కడప, రెండో సెమీఫైనల్‌లో విశాఖపట్నంపై 5-0 స్కోరుతో తూర్పుగోదావరి జట్లు గెలుపొంది ఫైనల్స్‌కు చేరుకున్నాయి. బాలుర విభాగం మొదటి సెమీఫైనల్‌లో విశాఖపట్నంపై 2-1 స్కోరు తేడాతో వైఎస్సార్‌కడప జట్టు గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. విజేతలకు ముగింపు రోజు ఆదివారం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ బహుమతులు ప్రదానం చేస్తారని నిర్వాహకులు బలిరెడ్డి సూరిబాబు, కొల్నాటి తాతాజీ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రాంబాబు తెలిపారు.

గరుడ వాహనంపై మలయప్పస్వామి



స్వామివారిని తిరువీధి సేవలకు తీసుకెళ్తున్న దృశ్యం



శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి

నక్కపల్లి: ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గరుడాద్రిపై కల్కి అవతారంలో వెలసిన స్వామివారికి శనివారం ఇత్తడి గరుడ వాహనంపై తిరువీధి సేవ నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, నిత్యార్చనలు పూర్తి చేశారు. దిగువ ఉత్సవమూర్తులకు, క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామికి, ఆండాళ్లమ్మవారి సన్నిధిలో ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు, బాలభోగ నివేదన, రాజభోగ నివేదన పూర్తి చేసిన అనంతరం నీరాజన మంత్ర పుష్పాలు, తీర్థగోష్టి, ప్రసాద వినియోగం జరిగాయి. శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామిని ఇత్తడి గరుడ వాహనంలోను, గోదాదేవి అమ్మవారిని పల్లకిలో ఉంచి తిరువీధి సేవలకు తీసుకెళ్లారు. ధనుర్మాసం కావడంతో శనివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాద్, అర్చక స్వాములు కృష్ణమాచార్యులు, రాజగోపాలాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, నరసింహాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు ప్రతినిధి డాక్టర్ వేదాల గాయత్రీదేవి, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లాలో 41,095 మంది పట్టభద్రుల ఓటర్లు

తుమ్మపాల: ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి అనకాపల్లి జిల్లాలో 41,095 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు డీఆర్వో పి.వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో పురుషులు 27,333 మంది, స్త్రీలు 13,756 మంది, థర్డ్ జెండర్ ఆరుగురు ఉన్నారన్నారు. అనకాపల్లి డివిజన్‌లో 14,995 మంది పురుషులు, 8,350 మంది స్త్రీలు, థర్డ్ జెండర్ ఐదుగురు మొత్తం 23,350 మంది, నర్సీపట్నం డివిజన్ పరిధిలో 12,338 మంది పురుషులు, 5,406 మంది స్త్రీలు, ఒక థర్డ్ జెండర్ మొత్తం 17,745 మంది ఓటర్లుగా నమోదయ్యారన్నారు. ఎన్నికల సంఘం గతేడాది నవంబర్ 1న అర్హత తేదీగా పట్టభద్రుల ఓటర్ల జాబితా తయారీకి ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తున్నామని తెలిపారు.

మృత్యువుతో పోరాడి ఓడిన శివగణేష్

కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి

చోడవరం రూరల్: ఖాళీ సమయంలో కూలి పనికి వెళ్తూ డిగ్రీ చదువుకుంటున్న విద్యార్థి వంక శివగణేష్ మృత్యువుతో పోరాడి ఓడిపోయాడు. ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడు కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. దాంతో గవరవరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సీఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. మండలంలోని గవరవరం గ్రామానికి చెందిన వంక శివగణేష్ చోడవరం ఉషోదయ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఖాళీ సమయంలో ట్రాక్టర్ లోడింగ్ అన్‌లోడింగ్ కూలి పనికి వెళ్తుంటాడు. ఈ నెల 27న మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ట్రాక్టర్‌కు వరిచేను ఎక్కించడానికి వెళ్లాడు. ఈ క్రమంలో గవరవరం శివారు రావాలయ్య బోరు వద్ద డ్రైవర్ రొంగలి శ్రీను నిర్లక్ష్యం కారణంగా ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శివగణేష్‌ను చోడవరం ఆస్పత్రికి తరలించి ఆపై విశాఖలోని పలు ఆస్పత్రుల్లో వైద్యం చేయించారు. చివరిగా కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందడంతో అతని తల్లి పద్మ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

ఇసుక లారీ సీజ్

చోడవరంరూరల్: వడ్డాది నుంచి చోడవరానికి అక్రమంగా ఇసుక లోడు తరలిస్తున్న లారీని సీజ్ చేసినట్టు సీఐ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. శుక్రవారం రాత్రి ఈ లారీని దుడ్డుపాలేనికి చెందిన అయితి రమణ తరలిస్తుండగా హెడ్ కానిస్టేబుల్ చిరంజీవి సిబ్బందితో దాడి చేశామన్నారు.





రూ. 399లకే రూ.10 లక్షల ప్రమాద బీమా పాలసీ

అనకాపల్లి డివిజినల్ తపాలా సూపరింటెండెంట్ ప్రసాద్‌బాబు

యలమంచిలి: తపాలా శాఖ ఎన్నో లాభదాయక పథకాలను అమలు చేస్తుందని, రూ. 399కే రూ.10 లక్షల ప్రమాద బీమా పాలసీని ప్రజలకు అందుబాటులో తెచ్చిందని అనకాపల్లి డివిజినల్ తపాలా సూపరింటెండెంట్ జె. ప్రసాద్‌బాబు తెలిపారు. శనివారం యలమంచిలి ఉప తపాలా కార్యాలయంలో ప్రమాద బీమా పాలసీ క్లెయిమ్ రూ. 10 లక్షల చెక్కును సైతారుపేటకు చెందిన పాలసీదారు కె. ఈశ్వరరావు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలసీపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. నాలుగు మండలాలకు చెందిన తపాలా శాఖ అధికారులకు పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఐపీపీబీ మేనేజర్ టి. ప్రశాంత్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ పండా, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్, తపాలా అధికార్లు, సిబ్బంది పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి బీమా నమూనా చెక్కు అందజేస్తున్న తపాలా అధికారులు





రాష్ట్ర స్థాయి పోటీలకు 64 మంది విద్యార్థుల ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి

నర్సీపట్నం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీలను నర్సీపట్నం మండలం వేములపూడి పి.బి.ఎం. జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీపీ సుర్ల రాజేశ్వరి ప్రారంభించారు. అండర్-14, 17 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో జిల్లాలో 32 పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 64 మంది బాల, బాలికలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారికి జ్ఞాపికలు అందజేసి ఎంపీపీ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం ద్వారా ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఎంపీటీసీ బోశం రాంప్రసాద్, హెచ్ఎం ఎస్.మోహన్‌రావు, జిల్లా పీఈటీల అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.సతీష్, కె.ఎం.నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సండే క్లాసిఫైడ్స్ సాక్షి



HOME TUTIONS

■ S.S.HOme Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3695]



■ రాంపురం, పినగాడి, పెదగాడి మరియు పెందుర్తిలో Houses, Sites అమ్మబడును, కొనబడును. ఫోన్ : 76759 88238, 63044 05253 [V- 5574]

■ నెల్లూరులోని అన్ని లే అవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.బి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు&ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించండి. 97048 87789, 94409 34689. [NA-21539]

BUILDING FOR SALE

■ విశాఖపట్నం ద్వారకానగర్ 1వ లైన్ నందు 2500 Sft. Flat & పాతపోస్ట్ ఆఫీస్‌వద్ద 275 చ.గ. 3 అంతస్తుల బిల్డింగ్ అమ్మబడును. ఫోన్ : 73969 98125 [V- 5578]

BUILDING & CONSTRUCTION

■ మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. నీక్షబోర్ నుండి గృహప్రవేశం దాకా, సీలింగ్ పుట్టి అన్నిటితో కలిపి. ఫోన్ : 97055 85003 [V- 5575]

COMMERCIAL SPACE FOR RENT

■ Cellar - 150 Sft, Ground Floor-600 Sft, Second Floor-1500 Sft, Third Floor-1500 Sft. With Lift and other amenities. suitable for banks, offices, shops, outlets ets.. individually or combined for rent in SRS plaza opp- St.Ann's Church, Butchiraju palem, NAD, VSP. Ph : 98853 58304, 95021 64999 [V-791999]

FLAT FOR SALE

■ 3 BHK Flat with 2300 Sft For Sale at MVP, VSP South Facing. Contact : 94943 32914 [V- 1663]

■ కొత్త 3 BHK & 2 BHK Flats R.K. Hospital దగ్గర, Sft Starting Rs.3500/-. 90% Loan చినగంట్యాడ – గాజువాక హైవే. ఫోన్ : 89779 99861, 95507 92290 [V-1674]

■ 2 BHK 900 Sft + 80 Sft Carparking East, West Facing, Lift At Masjid Road, Kailasapuram. Ph : 91215 38353 [V-5586]

■ VISTA One Ventures - 992 Sft & 956 Sft - E/W Facing - Pudimadaka Road, Opp - Kites School, Atchutapuram, Very Near by State Bank, Affordable Flats. Cont : 98071 22999 [V-749928]

■ 4 BHK, 4700 Sft, Duplex, N/F & E/F, Entrance, Well Furnished, 2 Cars Parking. Complete Wood work, Modern Kitchen (10Yrs. Old). Ph : 83094 94629, 98851 80930 [V-10016]

■ New Construction 2 BHK Flat for sale Maddilapalem - 35L Ravindra Nagar - 48L. Chinamushidivada - 30 L. Cont : 74164 44488 [V- 791996]

■ JL Towers - RERA Approval, 2 BHK 1085 Sft, N/S/F with All Amenities and Car parking, Luxury Flats For Sale. @ Teachers Layout, Sujathanagar. Ph : 79817 51279 [V- 2061]

■ New 550 Sft. 1 BHK Flat Deluxe with 2 Wheeler Parking beside GVMC School, Madhuranagar. Ph : 90637 03383, 92466 22644 [V- 1410]

■ Mithilapuri Colony, Bindra Nagar. East & West facing Ready to occupy, 3 BHK Flats for sale. Ph : 81213 89579 [V- 5543]

■ Madhurawada 1750 Sft Flats P.M.Palem, 1st Bus Stop, Sankitaka College Road. Ph: 9440129192, 9615566666. [C-1208047]

■ 2 BHK @ GAJUWAKA , VUDA Plot ,N/F & S/F. 1105 sft Interested to sale all 10 flats for single group working stage. 8341157834,8341167834 [HA-28450]

■ కృష్ణరాయపురం, 2B/R, 925 sft వేపగుంట, లిఫ్ట్, వాస్తు, పార్కింగ్, 30L క్యాష్ కి మాత్రమే, GST లేదు, లోన్ అయితే33L,HDFC, గృహప్రవేశం ఫిబ్రవరి. 9246628802, 9396558800 [G-5898]

■ Kommadi 2 BHK 1080 sft N/S Ready to occupy nr master school, Car Parking. PH: 7995367938 [HA-07636]

HOUSE FOR SALE

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780424]

■ 3BHK, VUDA Deluxe House For Sale. 3000 Sft. With Car Parkings. Viratnagar Beside Teachers Layout, Sujathanagar. Ph : 98482 15235, 0891-2558326 [V-10017]

■ పెందుర్తి దరి సరిపల్లి వాటర్ వరల్డ్ ఎదురుగా 162, 148 చ॥గ॥ (3) & భాష్యం స్కూల్ ప్రక్కన 111, 135 చ॥గ॥లో సెల్లార్ + 2 BHK ఇండిపెండెంట్ ఇల్లులు అమ్మకం. ఫోన్ : 99669 90080 [V-2096]

■ A Two Portioned Independent House, area of 303 sq. yards near HB Colony for Sale. Direct buyers only to contact: 8019813111. [HA-7823]

LAND FOR SALE

■ 25 Cents land urgent sale @ Korda Main Road, Padmanabha Mandal, Thagarapuvalasa. Spot Reg. Ph : 94929 31969 [V- 3694]

PLOT FOR SALE

■ VMRDA Plots Approved 200 & 267 Sq.yards Commercial & Residencial E/F 100Ft. Road Facing @ REVIDI, Tagarapuvalasa. Ph : 98857 58219 [V-1672]

■ 300 చ॥గ॥ (150+150) 2 ప్లాట్స్ గేటెడ్ వుడా అప్రూవ్డ్, 6 లైన్స్ మెయిన్‌రోడ్ ప్రక్కన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అతి దగ్గరలో కలదు. ఫోన్ : 81066 47758, 97045 72838 [V-1650]

■ వైజాగ్ దాకమర్రి హైవే 1km, లే అవుట్ Plots 2x200 Sqyds సగం ధరకు 5k / Sqyd రిజిస్ట్రేషన్ ఇన్‌స్టాల్‌మెంట్ & లోన్ సదుపాయం కలదు. 9 సం॥లు పెరిగిన టేకు మొక్కలు ఫ్రీ. Best ఇన్వెస్ట్‌మెంట్. సంప్ర : 83419 45909, 77803 35868 [V-778226]

■ 2లక్షల 50 వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి, 5 లక్షలకే వుడా ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 795074]

■ Atchuthapuram, VMRDA Approval Gated Community Layout Well Developed, Reday for Construction . Very Nr.Gajuwaka & Atchutapuram Main Road. Cont :99666 49432 [V- 778227]

■ స్టీల్‌ప్లాంట్ – అచ్యుతాపురం రోడ్డులో సకల సదుపాయలతో ఇల్లు కట్టుకోనుటకు రెడీగా ఉన్న అప్రూవ్డ్ ప్లాట్స్ డిస్కౌంట్ ఆఫర్‌లో అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ మరియు బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 63004 40267 [V-776843]

■ GVMC పరిధి 5 లక్షలకే 116 గజాలు 150, 200 గజాలు 9 బిట్లు కలవు. ఇల్లులు, స్కూలు, బస్సులు దగ్గరలో కలవు. స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.లో. ఫోన్ : 73864 14017 [V-778225]

■ 267 Syd. Rs : 18,000/- Syd, 30 Ft road, N/F 40x60, Duvvada Railway station 5 min, Sri Vasavi Nagar Layout, VLT Paid, Nr. Mangalapalem, Ph : 99598 99889 [V- 6004]

■ 25 సెంట్ల భూమి కేవలం 5 లక్షలు మాత్రమే. ఎర్రచందనం ఫామ్ ల్యాండ్స్ చరిత్రలోనే అతి తక్కు ధరకు భూమి+మొక్కలతో రిజిస్ట్రేషన్ చేస్తున్న ఏకైక సంస్థ. ✆ 79892 93679 [B-723]

R/E WANTED

■ Wanted Immediately in Vizag City Sites & Houses & Lands for out Rate or construction or Development. Ph : 93951 11133 [V- 600]

SITE FOR SALE

■ గాజువాక దగ్గర అగనంపూడి మెయిన్ రోడ్ దగ్గర్లో 36x48 = 192, East Facing, GVMC లిమిట్స్ Full డెవలప్‌మెంట్స్‌తో 40అ॥ రోడ్ గజం: 11,000/-లకే. LP.Noతో 30x60 = 200గ, 40అ॥తారురోడ్డు గ॥13,000/-లకే. ఫోన్ : 99596 37799 [V- 780422]

TO - LET

■ 12x9 Space Available for ATM at New Gajuwaka Market. Ph : 98491 17086 [V- 5584]

■ Independent House Rent with fully furnished at Susarla Colony Near NAD Kotha Road. Cont : 94413 64964, 99488 87983 [V- 791945]

■ 3 BHK Semi Furnished Dlx. Flat close to VIP Main Road with all amenities 100% vastu for rent. Ph : 99635 22264 / 77804 99593 [V- 776844]

■ Visram Towers D.No.10-51-2, 4th Floor, 1550 Sft, 3 BHK, Flat for Rent at Kailash Metta Back Side, Narayana College, Opp Sampath, Vinayaka Temple, VSP. Cell : 80560 05902 [V-1433]

■ 2 BHK Flats-2, 3 Shops in Ground Floor Laxmi Sri Nilayam, Apartment Near SKML Temple, Vizag-1. Ph: 89777 91788 [V- 621]

TO-LET /COMMERCIAL

■ Commercial / Office Space for Rent : 2300 Sft. 1st Floor, 3rd Lane, Venkataraju Nagar, TSN Colony, Vizag-16. Ph : 94913 34336 [V- 9936]



BUSINESS OFFER

■ ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038 [H-787416]

CATERING SERVICES

■ కనకమహాలక్ష్మి కేటరింగ్ : వివాహాది శుభకార్యములకు, ఇతర పంక్షన్‌లకు క్వాలిటీ ఫుడ్ క్యాటరింగ్ కొరకు సంప్ర : కె.ఎస్. ప్రసాద్, మద్దిలపాలెం, వైజాగ్ : 93463 04680, 92471 29764 [V- 5218]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 3001]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అప్పుయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 795073]

SEPTIC TANK CLEAN

■ అఖిల్ సెప్టిక్ క్లీన్ హైటెక్ మిషన్‌తో అతి తక్కువ ఖర్చుతో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా క్లీన్ & పైపు జామ్స్ క్లీన్ చేయబడును. రేటుకు రూ. 1000/-. ఫోన్ : 98664 88883, 86393 63139 [V-1680]

TOURS & TRAVELS

■ కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు14ఏప్రిల్. Ph: 9716179357 [HA-89353]



■ ఫీమేల్ రిసెప్షనిస్ట్స్, ఆపరేషన్స్ మేనేజర్, డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్, కంప్యూటర్ ఆపరేటర్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్, జీతం : 15k to 20k. అర్హత : ఏదైనా డిగ్రీ, Age : 25సం॥లోపు, మహిళా అభ్యర్థులు మాత్రమే, కంపెనీ పేరు బ్యాంక్ రిటైల్ అసెట్స్ సెంటర్. సంప్ర : 91004 38350 [V- 776956]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటిదగ్గర ఉంటూ పార్ట్ టైం/ఫుల్ టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776241]

■ రెడీమేడ్‌షాపులో పనిచేయుటకు సేల్స్ కొరకు M/F కావలెను. జీతం : 9,000/- + సేల్స్ కమీషన్ + 4 రోజులు = 12,000/-. పవన్ ఫ్యామిలీ ఆఫర్‌మాల్, ద్వారకానగర్, వైజాగ్. ఫోన్ : 94408 02452, 94408 02456 [V- 423]

■ అనకాపల్లి మరియు విశాఖపట్నంలలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీకి జీతం : 9,000/- to 10,500/-. + PF, ESI. వయస్సు : 22-45 సం.లు, Qlf : 10th Pass/Fail. ఫోన్ : 77804 78285, 93929 96888 [V- 1682]

■ సెక్యూరిటీగార్డులు మధురవాడ ఏరియాలో కావలెను. 8 గం॥ డ్యూటీ, జీతం : 10,470/-, PF, ESI 3480/-. Qlf : 10th వరకు, వయస్సు - 50సం॥ లోపు. సంప్ర : 92909 93444, 95506 06916 [V- 775072]

■ Shamshabad Airport Required 30 Numbers Students Job Role. BHS, Sal : 12k to 15k. Interview Date : Jan 2nd to 6th. Ph : 93906 06569 [V-776953]

■ Wanted Marketing Incharges, Marketing Team Leaders, Counsellors, Chashier and Female Tele Callers. Salary: Negotiable, Qualification: Any Degree, Job Location: Vizag & Gajuwaka. Contact: 9989893943 & 8008556073 [G-3821]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (M) & బెల్‌బాయ్స్ కావలెను. ఫోన్ : 92462 34599 [V- 2100]

■ Req. Sales Exe. for AP, Exp 2 Y: Unipatch Rubber Ltd (Omni), Mail to sbr1@unipatch.com [HA-7818]

■ Urgent Requirement For A Reputed Company (NUZ CAREER) General Workers, Welders, Plumber, Electrician, Mason, Painters, Packing Hotel / Hospital Cooks, Kitchen Helper's, Cleaners, Waiter's, Delivery Boys, Light & Heavy Drivers, Nurses, Housemaids, Both Male & Female Workers, 10th pass / Fail. Ph : 78010 72347 [V- 6022]

■ విశాఖపట్నం నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ 26 రోజులు ఆకర్షణీయమైన జీతం + PF+ESI, Qul: 10thక్లాస్. Cont: 9398094911, 7386339677 [G-776227]

■ ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 7729991156, 9848005286 [Y-1052631]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి పేషెంట్‌కేర్/ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 9966568882, 9963489661 [HA-789]

■ Diploma Civil Site Engineers . Min Work Exp -3 to 5 Yrs Working At Gajuwaka & Madhura wada. 8341157834, 8341167834 [HA-28449]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

ట్యాంకర్ ఢీకొని యువతి మృతి


ట్యాంకరు కింద బైక్

ఆరిలోవ: జాతీయ రహదారిపై హనుమంతవాక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువతి ప్రాణాలు కోల్పోయింది. ఆరిలోవ సీఐ ఇమాన్యుయేల్‌రాజు తెలిపిన వివరాలు ప్రకారం.. పెదగదిలి ప్రాంతానికి చెందిన హేమ (19) కొమ్మాదిలో గ్రానైట్ కంపెనీలో పనిచేస్తుంది. ఆమెతో పాటు తన పెదనాన్న కుమార్తె, ఆమె భర్త కూడా అక్కడే పనిచేస్తున్నారు. శనివారం పని ముగించుకొని కొమ్మాది నుంచి ఆ ముగ్గురుతో పాటు తన అక్క కుమారుడు (చిన్న బాబు) ఓ బైక్‌పై పెదగదలి వస్తున్నారు. హనుమంతవాక వద్ద పెదగదిలి వైపు బైక్‌తో మలుపు తిరుగుతుండగా డెయిరీఫారం నుంచి నగరానికి వెళుతున్న ట్యాంకరు వీరి బైక్‌ను ఢీకొంది. దీంతో వెనుక కూర్చొన్న హేమ కింద పడిపోవడంతో ఆమెపై నుంచి ట్యాంకరు చక్రాలు ఎక్కేశాయి. దీంతో ఆమె తల నుజ్జయిపోయి సంఘటనా స్థలంలోనే మృతి చెందింది. ఆమె అక్కా, బావలు ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఈ సంఘటన జరిగిన వెంటనే ట్యాంకరు డ్రైవర్ పరారయ్యాడు. విషయం తెలుసుకొన్న ఆరిలోవ సీఐతో పాటు ద్వారకా ఏసీపీమూర్తి, సిబ్బందితో అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టు కోసం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మేయర్ హరి వెంకటకుమారి

ఆరిలోవ (విశాఖ తూర్పు): ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఉపాధ్యాయులు శనివారం నగర మేయరు గొలగాని హరి వెంకటకుమారిని పెదగదిలి వద్ద మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ ముద్రించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఉపాధ్యాయులతో కలసి మేయర్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో మంచి విద్యాబోధన అందించి ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ఉపాధ్యాయులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

గంజాయితో ఆరుగురి అరెస్ట్

అల్లిపురం(విశాఖ దక్షిణ): గంజాయి కలిగి ఉన్న ఆరుగురిని నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 21 కేజీల గంజాయి, ఒక కారు, రూ.11,250, ఆరు మొబైల్స్ స్వాధీనం చేసుకుని టూటౌన్ పోలీసులకు అప్పగించారు. దీంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.త్రినాథరావు తెలిపిన వివరాలివీ.. బౌడరారోడ్డు, గణేష్ లాడ్జి ఎదురుగా గంజాయి రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు టూటౌన్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. హర్యానాకు చెందిన అజిత్‌కుమార్, సుమిత్‌కుమార్, ఒడిశాకు చెందిన అజిత్ కిల్లో, జగత్ రాయ్, హమ్‌తల్, పెద్దాలిలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి గంజాయితో పాటు నగదు, కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

విశాఖ బులియన్

24 క్యారెట్స్(10 గ్రా.)	రూ.55,200
22 క్యారెట్స్(10 గ్రా.)	రూ.50,600
వెండి(కిలో):	రూ.74,300

చికెన్ ధరలు

చికెన్ (కిలో) (వెన్‌కాబ్)

బ్రాయిలర్ (లైవ్)	: రూ.128
స్కిన్	: రూ.226
స్కిన్‌లెస్	: రూ.236

కోడిగుడ్ల ధరలు

	రూ.లలో (వందకు)
విశాఖ	550.00
విజయనగరం	554.00
శ్రీకాకుళం	554.00

అతివల చేతిలో అద్భుత కళారూపాలు

- సొంతంగా తయారుచేసి విక్రయిస్తున్న మహిళలు
- సరస్ డ్వాక్రా బజార్‌లో జోరుగా విక్రయాలు

ఏయూ క్యాంపస్: మునివేళ్లతో వారు అద్భుత కళారూపాలకు ప్రాణం పోస్తున్నారు... మనం చూస్తుండగానే అందమైన అలంకరణ వస్తువులు తయారు చేసి అందిస్తున్నారు... సప్తవర్ణ శోభితంగా ఇంటిలో అలంకరణకు ఉపకరించే వస్తువులు వారి చేతిలో ప్రాణం పోసుకుంటాయి... విభిన్న జిల్లాల నుంచి వచ్చిన మహిళలు తమ ప్రతిభతో తీర్చిదిద్దిన వస్తువులను సరస్ డ్వాక్రా బజార్‌లో విక్రయిస్తున్నారు. స్వశక్తితో ఎదగాలనే తపన, తమకు వచ్చిన కళను ఆధారంగా చేసుకుని ఆదాయ వనరులుగా మార్చుకుంటున్న విధానం అభినందనీయం. డ్వాక్రా గ్రూప్ సభ్యులుగా వీరికి లభిస్తున్న రుణాన్ని సద్వినియోగం చేసుకుంటూ వీరు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.


తోలుపై చిత్రించిన కాళీయమర్ధన ఘట్టం

వెదురుతో పుష్పగుచ్ఛాలు



మన్యం జిల్లా మేకవ గ్రామానికి చెందిన దంపతులు మన్నంగి మంజుల, భాస్కరరావు అడవిలో విరివిగా లభించే వెదురుతో అలంకరణ వస్తువులు, పుష్పాలు తయారుచేయడం వృత్తిగా మలచుకున్నారు. వ్యవసాయం వృత్తిగా కొనసాగిస్తూ, ఇంటి వద్ద వెదురుతో ఫ్లవర్‌వాజ్‌లు తయారు చేయడంలో అందెవేసిన చేయిగా మారారు. విభిన్న రూపాల్లో తీర్చిదిద్దిన ఫ్లవర్‌వాజ్‌లు రూ.250 నుంచి రూ.350 వరకు విక్రయిస్తున్నారు. వీటితోపాటు ఆర్డర్‌పై వెదురుతో కుర్చీలు, సోఫాలు కూడా తయారు చేసి ఇస్తామని వీరు చెబుతున్నారు.

చర్మ చిత్రకారులు



పలుచని మేకతోలుతో సత్యసాయి జిల్లాకు చెందిన ఎస్.అరుణమ్మ, ఎస్.వాణి బొమ్మలు, అలంకరణ వస్తువులు తయారు చేసి విక్రయిస్తున్నారు. తోలుపై రామాయణ, భాగవత ఘట్టాలు, రాధాకృష్ణులు, గణపతి, దుర్గదేవి రూపాలు వంటివి ఎంతో కళాత్మకంగా చిత్రించి విక్రయిస్తున్నారు. అదేవిధంగా ఇంటిలో అలంకరణకు ఉపయోగించే దీప స్తంభాలు, గుమ్మానికి తగిలించే వస్తువులను తయారు చేసి విక్రయిస్తున్నారు. డ్వాక్రా నుంచి వీరు లక్ష రూపాయల వరకు రుణాలు పొంది, వాటిని తమ వ్యాపార అభివృద్ధికి వినియోగిస్తున్నారు.

తాటాకుతో కళాఖండాలు



లేత తాటాకుతో పాయకరావుపేటకు చెందిన వి.జయవాణి అందమైన వస్తువులను తయారు చేసి విక్రయిస్తున్నారు. వివిధ రంగుల్లో తయారు చేసిన దండలు, టోపీలు, బుట్టలు వంటివి ఇక్కడ విక్రయిస్తున్నారు. ఇంటి గుమ్మానికి అలంకరణకు పెట్టడానికి ప్రత్యేకంగా తయారు చేసిన చిలక బొమ్మలు ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ఒడిశా లేస్ వస్తువులు



మన పొరుగు రాష్ట్రం ఒడిశాలోని మణిగాం గ్రామానికి చెందిన మహిలు ఊలు, ప్లాస్టిక్ పూసలు, గాజు, అద్దాలలో అందమైన గృహాలంకరణ వస్తువులను తయారు చేస్తున్నారు. ఇంటిలో వేలాడే విధంగా ఉండే హ్యాంగిగ్స్, స్వాగతం పలికే విధంగా గుమ్మానికి అలంకరించే వస్తువులు వీరు విక్రయిస్తున్నారు. వీరు స్టాల్‌లో కూర్చుని వీటిని అక్కడిడక్కడే సిద్ధం చేస్తున్నారు.

గోవా ఇత్తడి వస్తువులు



గోవా రాష్ట్రానికి చెందిన అవినాష్ ప్రత్యేకంగా ఇత్తడితో తయారు చేసిన పూజా సామగ్రి, అలంకరణ సామగ్రి విక్రయిస్తున్నారు. ఇవి ఎంతో అందంగా, ముచ్చట గొలిపే విధంగా ఉన్నాయి.

చెక్కతో గృహవినియోగ వస్తువులు



నెల్లూరుకు చెందిన షేక్ గౌసియా బేగం చెక్కతో అనేక గృహవినియోగ వస్తువులను తయారు చేసి విక్రయిస్తున్నారు. ఉదయగిరి ప్రాంతంలో లభించే చిల్ల సద్ది, వేప, బాలబరికి చెక్క, బిక్కి చెక్క, కల్పి చెక్క, దేవదారు వంటి చెట్ల నుంచి వచ్చే కలపతో గరిటలు, దువ్వెనలు, అలంకరణ వస్తువులు, పెన్నులు, చెంచాలు వంటివి తయారు చేసి విక్రయిస్తున్నారు. ఈమె ఇటీవల వైఎస్ఆర్ అవార్డును సైతం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన రెడ్డి సమక్షంలో రాష్ట గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ నుంచి అందుకున్నారు.

సరస్‌లో 66.68 లక్షల విక్రయాలు


కొనుగోలు చేస్తున్న మహిళ

ఏయూక్యాంపస్: అఖిలభారత డ్వాక్రా బజార్ సరస్ 2022లో నాలుగు రోజుల్లో 66.68,896 లక్షల విక్రయాలు జరిపినట్లు డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎస్ శోభారాణి తెలిపారు. శుక్రవారం ఒక్క రోజులోనే 27.09 లక్షల విక్రయాలు జరిగాయన్నారు. విభిన్న రాష్ట్రాల నుంచి వైవిధ్యమైన ఉత్పత్తులను స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయంగా విక్రయాలు జరుపుతున్నార న్నారు. అత్యధికంగా వస్త్రాలు, గృహాలంకరణ వస్తువులు, ఆహార ఉత్పత్తులు గణనీయంగా విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. నగరవాసుల నుంచి వస్తున్న ఆదరణ స్వయం సహాయక సంఘాల సభ్యులకు అమితమైన ప్రోత్సాహాన్ని, సంతృప్తిని ఇస్తోందన్నారు. ప్రతీరోజు సాయంత్రం సరస్ ప్రాంగణలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. కుటుంబ సమేతంగా ఆనందించే వేదికగా చిన్నారులకు ఆకట్టుకునే రైడ్‌లతో ఎమ్యూజిమెంట్ రైడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. పెద్దసంఖ్యలో నగరవాసులు తరలివచ్చి మహిళలు, స్వయం సహాయక సభ్యులు తమ ఉత్పత్తులను విక్రయాలను ప్రోత్సహించాలని కోరారు.


స్టాల్ వద్ద సందర్శకుల సందడి

జర్నలిస్టుల సహకారంతో నగరాభివృద్ధి

మేయర్ హరివెంకటకుమారి


న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్న మేయర్

సీతమ్మధార (విశాఖ ఉత్తర): మహావిశాఖ నగరాభివృద్ధిలో జర్నలిస్టులు అందించిన సహకారం మరువలేనిదని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. శనివారం సీతమ్మధార, వినోద వేదికలో వీజేఎఫ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ డైరీతో పాటు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో విశాఖ అగ్రగామిగా నిలిచింది అంటే అందుకు జర్నలిస్టుల సహకారమే ప్రధానమన్నారు. దేశ వ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మహా విశాఖకు నాలుగో ర్యాంకు రావడంతో మీడియా ప్రధాన పాత్ర పోషించిందని కొనియాడారు.

అనంతరం జర్నలిస్టులకు డైరీ, క్యాలెండర్లు, స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ముందుగా స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ బాలల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, వీసీపీఐఆర్ చైర్‌పర్సన్ చొక్కాకుల లక్ష్మి, జీసీసీ చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కొండా రమాదేవి, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షుడు నాగరాజుపట్నాయక్ సభ్యులు పాల్గొన్నారు.

నగరంలో మొక్కజొన్న కవర్లు

- 90 రోజుల్లో నేలలో కలసిపోతాయి
- అందుబాటులోకి ఎర్త్‌బాగ్స్


కవర్లు చూపుతున్న దుర్గాప్రసాద్

ఏయూక్యాంపస్ : నిత్యం వినియోగించడానికి, వస్తువులను తీసుకువెళ్లడానికి ఎంతో ఉపయుక్తంగా నిలచే కవర్లు వచ్చాయి. డీఆర్‌డీఏ అభివృద్ధి చేసిన సాంకేతికతను పరిశ్రమ స్థాయిలో అమలు చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన సంస్థ మొక్కజొన్న స్టార్చ్ నుంచి కవర్లను తయారు చేసి విక్రయిస్తోంది. చూడటానికి ప్లాస్టిక్ కవర్లలా ఉండే ఇవి కేవలం మొక్కజొన్న స్టార్చ్‌తో తయారైనవి అంటే నమ్మశక్యం కాదు. కేవలం 90 రోజుల్లో ఇవి భూమిలో కలసిపోవడం వీటి ప్రత్యేకత. ఎర్త్‌బ్యాగ్‌లుగా పిలుస్తున్న ఈ కవర్లు ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా వినియోగించే అవకాశం ఉంది. ఇటీవల ఏయూలో ప్రారంభమైన అఖిలభారత డ్వాక్రా బజార్ సరస్ 2022లో ఈ ఎర్త్‌బ్యాగ్స్ విక్రయాలను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రారంభించారు.



మొక్కజొన్న నుంచి తయారవుతున్న ఎర్త్‌బ్యాగ్స్

మొక్కజొన్న స్టార్చ్‌కు ప్రత్యేకమైన పాలి లేక్టిక్ యాసిడ్ (పీఎల్ఏ)ను జోడించి వీటిని తయారు చేస్తున్నారు. కేజీ కవర్ల ధర రూ.270 గా ఉంది. హైదరాబాద్‌కు చెందిన ఎకోలాస్టిక్ ప్రొడక్ట్స్ సంస్థ వీటిని తయారు చేస్తోంది. త్వరలో విశాఖలో సైతం వీరు తమ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఐదు కేజీల బరువును మోసే ఎర్త్‌బ్యాగ్ ధర రూ.4 కాగా, రెండు కిలోల వరకు బరువును మోసే ఎర్త్‌బ్యాగ్ రూపాయికే లభిస్తోంది. త్వరలో గార్బేజ్ కవర్లు, వ్యసాయంలో వాడే మల్చింగ్ షీట్, టిఫిన్ ప్లేట్లలో వాడే కవర్లు వంటివి వీటితో తయారు చేసి అందిస్తామని నిర్వాహకుడు పి.దుర్గా ప్రసాద్ తెలిపారు.

పర్యావరణ హితంగా ఉండే ఈ కవర్ల వినియోగం విశాఖలో బాగా పెరిగిందని, త్వరలో స్థానికంగా ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం రోజుకి టన్ను వరకు కవర్లు విశాఖ నగరంలో అందుబాటులో ఉంచుతున్నామన్నారు.



కవర్ల స్టాల్‌ను ప్రారంభిస్తున్న ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

మహారాణిపేట (విశాఖ దక్షిణ): జీవీఎంసీ పరిధిలో 51వ వార్డు గాంధీనగర్ అంబేడ్కర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు శనివారం సందర్శించారు. అక్కడ వైద్యులు, సిబ్బందితో డీఎంహెచ్‌వో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది అంతా సమయపాలన పాటించాలని, బయో మెట్రిక్ హాజరు వేయాలని ఆదేశించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. రిజిస్టర్లను, రికార్డులను డీఎంహెచ్‌ఓ తనిఖీ చేశారు. గర్భిణుల వివరాలు అందుబాటులో ఉంచాలని, హైరిస్క్ గర్భిణులను గుర్తించి సత్వర వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎస్.రమారెడ్డి, శశిభూషణ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

దాడి చేసిన 8 మందిపై కేసు


సీఐ దాడి మోహన్‌తో మాట్లాడుతున్న జానకీరామరాజు

అనకాపల్లి టౌన్: దురుసుగా ప్రవర్తించిన 8 మందిపై పట్టణ పోలీసులు శనివారం రాత్రి కేసు నమోదు చేశారు. పట్టణ సీఐ దాడి మోహనరావు వివరాల ప్రకారం... స్థానిక నర్సింగరావుపేటకు చెందిన మందపాటి జానకీరామరాజు తన స్వగృహానికి వెళ్తున్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన ఎం.వెంకటేశ్వరరావుతోపాటు అతని బౌన్సర్లు దాడి చేశారు. ఈ మేరకు ఎంవీఆర్‌తోపాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

ఎంవీఆర్‌పై వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జానకీరామరాజు ఆగ్రహం

స్థానిక నర్సింగరావుపేటలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు, 82వ వార్డు ఇన్‌చార్జి మందపాటి జానకీరామరాజు తన నివాసం నుంచి సాయంత్రం 6 గంటల సమయంలో ఉడ్‌పేటలో తన కార్యాలయానికి వెళ్తుండగా, రోడ్డు మూసివేసి ఉండటంపై దీనిపై ఆరా తీశాడు. దీన్ని ఎంవీఆర్ బ్లాక్ చేశారని తెలుసుకుని ప్రశ్నించాడు.

దీంతో ఎంవీఆర్‌తోపాటు తన ఏడుగురు బౌన్సర్లతో దాడి చేయించాడని శనివారం రాత్రి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. పట్టణంలో ఎక్కడ చూసినా ఎంవీఆర్ ఫ్లెక్సీలే కనిపిస్తున్నాయని, జీవీఎంసీకి పన్ను కడుతున్నారో లేదో తెలియాలన్నారు. నూతన జిల్లా అనకాపల్లిలో శాంతియుత వాతావరణం కల్పించాలని ఎస్పీ గౌతమిసాలి కృషి చేయాలని కోరారు.

రైల్వేస్టేషన్లలో డీఆర్‌ఎం తనిఖీలు


రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్‌ఎం

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ పరిధిలోని పెందుర్తి, కొత్తవలస స్టేషన్లను శనివారం డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్‌కుమార్ సత్పతి తనిఖీ చేశారు. ఈ స్టేషన్లలో ప్రయాణికులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విశ్రాంతి తీసుకునే హాళ్లు, రైల్వే కార్యాలయాలు, పాదచారుల వంతెనలు, మంచినీటి సదుపాయాలను పరిశీలించారు. అనంతరం రైల్వే కాలనీల్లో ఆయన పర్యటించారు. అక్కడ నివాసం ఉంటున్న వారితో మాట్లాడి.. వారి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీల్లో వీధి దీపాలను మెరుగుపర్చాలని, అవసరమైతే మరిన్ని దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డీఆర్‌ఎం వెంట సీనియర్ డివిజనల్ ఇంజినీర్(కో–ఆర్డినేషన్) పి.కె.మహరాణా, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ జి. సునీల్‌కుమార్, సీనియర్ డీసీఎం ఎ.కె త్రిపాఠి, సీనియర్ డీఎస్‌వో ప్రవీణ్ భటి, ఇతర అధికారులు ఉన్నారు.

డబ్బులు తీసుకుని.. శవాన్ని ఇచ్చారు

ఒమ్ని ఆర్.కె. ఆస్పత్రి ఎదుట బాధితుల ఆందోళన


ఆస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

మహారాణిపేట(విశాఖ దక్షిణ): డబ్బులు తీసుకుని పసి పిల్లాడి శవాన్ని ఇచ్చారని ఆరోపిస్తూ బాధితులు శనివారం రాత్రి రామ్‌నగర్ ఒమ్ని ఆర్.కె.ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాలివీ.. పెందుర్తి మండలం జెర్రిపోతులపాలేనికి చెందిన సాలాపు మహారాజు దగ్గు, జ్వరం, జలుబుతో బాధపడుతున్న తన రెండేళ్ల కుమారుడు ధాన్విక్‌ను గురువారం రాత్రి ఒమ్ని ఆర్.కె.ఆస్పత్రిలో చేర్పించారు. గురువారం, శుక్రవారం వైద్యులు చికిత్స అందించారు. బాబుకు డయాలసిస్ చేయడంతోపాటు వెంటిలేటర్ మీద చికిత్స అందుతోందని.. బాబు పరిస్థితి సీరియస్‌గా ఉందని వైద్యులు చెప్పినట్లు చిన్నారి మేనమామ సన్యాసిరావు తెలిపారు. రూ.3.14లక్షల ఆస్పత్రి ఖర్చులు చెల్లించి కేజీహెచ్‌కు తీసుకెళ్లాలని సూచించారన్నారు. అప్పులు చేసి ఆ మొత్తం బిల్లు చెల్లించామని, బాబును కేజీహెచ్‌కు తీసుకెళ్లేందుకు 108 వాహనం కూడా సిద్ధం చేశామన్నారు. ఇంతలో వైద్యులు వచ్చి బాబు చనిపోయాడని చెప్పడంతో అంతా షాక్‌కు గురయ్యామన్నారు. డబ్బులు తీసుకుని తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బాధితులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. చికిత్స సమయంలో ఏం జరిగిందో తమకు తెలియనివ్వలేదన్నారు. త్రీ టౌన్ సీఐ కోరాడ రామారావు ఆస్పత్రి వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కాగా.. న్యూమోనియా, కార్డియాక్ అరెస్ట్‌తో బాధపడుతున్న బాలుడిని ఆస్పత్రిలో చేర్చారని, చికిత్స అందించడంలో ఎటువంటి లోటుపాట్లు జరగలేదని ఆస్పత్రి యాజమాన్య ప్రతినిధులు రాధాకృష్ణ, విశ్వతేజ తెలిపారు.

అబ్బా.. ఏం వాడకం బ్రదర్!

అప్పుడప్పుడు.. అక్కడక్కడ.. ఇలాంటి చిత్రాలు మనం చూస్తుంటాం.. బైక్‌లను మనోళ్లు వాడినట్లు.. ఇంకెవరూ వాడలేరేమో అనిపిస్తుంది! స్కూటీపై భారీ మొత్తంలో థర్మాకోల్ షీట్లను బ్యాలెన్స్‌తో ఎంత బాగా తీసుకెళ్తున్నారో అనిపించొచ్చు కూడా? ఓవర్ లోడ్‌తో ప్రయాణం ప్రమాదకరం. బీచ్‌రోడ్డులో తెన్నేటిపార్కు వద్ద ఈ దృశ్యం కనిపించింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం






ముగ్గు మనోహరం

దాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): నూతన సంవత్సరం..సంక్రాంతి పండగ పురస్కరించుకుని పాత నగరంలోని ప్రభుత్వ క్వీన్‌మేరీ పాఠశాల బాలికలు ముత్యాల ముగ్గులతో స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. రకరకాల ముగ్గులతో ముచ్చటగొలిపారు. వారిలో దాగి ఉన్న సృజనాత్మకత సుస్పష్టంగా కనిపించింది. నిత్యం చదువులో నిమగ్నులైన వారంతా..ముగ్గుల సంబరాల్లో పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. తోటి విద్యార్థుల సహాయంతో ముగ్గులు వేశారు. వేసిన ముగ్గులకు రంగులు అద్దారు.




క్లుప్తంగా

నేడు శారదా పీఠంలో వీణా పంచకం

సింహాచలం: శారదా పీఠంలో ఆదివారం వీణా పంచకం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి తెలిపారు. చదువుల తల్లి సరస్వతీదేవికి ఈ కార్యక్రమంలో నాద నివేదన ఉంటుందన్నారు. స్వధర్మవాహిని ఆధ్యాత్మిక సంస్థ చేపడుతున్న ఈ కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులకు మంచి ఉత్తీర్ణత లభించాలని ఆకాంక్షిస్తూ సరస్వతీ దేవిని ఆరాధించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే విఘ్నాలను తొలగించాలని కోరుకుంటూ వినాయకుని ఆరాధన కూడా ఉంటుందన్నారు. ఐదుగురు సుప్రసిద్ధ కళాకారులు ఒకేసారి వీణ వాయిస్తూ నాద నివేదన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి శారదా సుబ్రహ్మణియన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్.కృష్ణవేణి, మండపాక శ్రీదేవి, వేదుల అరుణ, ఇంద్రగంటి లక్ష్మి, మరువాడ శివాని వీణతోను, మెహర్ సాగర్ మృదంగంతో సహకారం అందిస్తారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

టెలీ మెడిసిన్ సేవల పరిశీలన



వైద్యులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట(విశాఖ దక్షిణ): ఆంధ్రా మెడికల్ కాలేజీ కేజీహెచ్‌లో ఏర్పాటుచేసిన ఆయుష్మాన్ భారత్ ఈ–సంజీవని టెలీ మెడిసిన్ సేవల ఎకో హబ్‌ను శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు సందర్శించారు. అక్కడ స్పెషలిస్ట్ వైద్యులతో డీఎంహెచ్‌వో సంభాషించారు. టెలీ మెడిసిన్‌కి వచ్చే ఫోన్ కాల్స్ గురించి సమీక్షించి వారికి పలు సూచనలు చేశారు. టెలీ మెడిసిన్ సేవలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. వైద్యులు ఎం.రమారెడ్డి, శశిభూషణ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

వినూత్న స్వాగతం



మునగపాక: మునగపాకలోని ఓ పాఠశాలలో న్యూ ఇయర్‌కు ఆహ్వానం పలుకుతూ శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యాపీ న్యూఇయర్ అక్షరాల ఆకృతిలో విద్యార్థులు విన్యాసం చేసి ఆకట్టుకున్నారు.

స్టీల్‌ప్లాంట్ ఉద్యమం స్ఫూర్తిదాయకం



దీక్షలో మాట్లాడుతున్న ఐద్వా జాతీయ కోశాధికారి పుణ్యవతి

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ ఉద్యమం దేశంలోనే స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి తెలిపారు. శనివారం 668వ రోజు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే దీక్షలకు మద్దతుగా ఐద్వా విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముస్తఫా జంక్షన్ నుంచి కూర్మన్నపాలెంలోని దీక్షా శిబిరం వరకు ప్రదర్శనగా వెళ్లి అనంతరం బహిరంగ సభను నిర్వహించారు. ఐద్వా అలిండియా మహాసభలు కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో జరుగుతున్న మహాసభకు స్టీల్ పోరాట జ్యోతిని శిబిరం వద్ద ప్రజ్వలన చేసి తిరువనంతపురం తీసుకువెళ్తానన్నారు. పుణ్యవతి మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని, నిర్వాసితులను, నిరుద్యోగులను నడిరోడ్డుపై పడేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఉద్యమాల ద్వారా అడ్డుకుంటున్న కార్మికులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, సత్యవతి, వరలక్ష్మి, వేణు, విమల, కె.సంతోషం, కార్మికులు పాల్గొన్నారు.

సుందరరాజుకు ఘన సత్కారం



సుందరరాజును సత్కరిస్తున్న ప్రొఫెసర్లు

మహారాణిపేట(విశాఖ దక్షిణ): కేజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్, మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ వై.జి.సుందరరాజు శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, మెడిసిన్ విభాగం ప్రొఫెసర్లు వరప్రసాద్, సత్యప్రసాద్, రాధాకృష్ణ, బొంగు శ్రీనివాస్, రమేష్ నాయుడు తదితరులు డాక్టర్ సుందరరాజు దంపతులను సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు.

స్వచ్ఛ తీరం.. అందరి లక్ష్యం

- బీచ్ దత్తత కార్యక్రమం ప్రారంభం
- 5.90 కి.మీ మేర ఏడు ప్రాంతాల బాధ్యత తీసుకున్న వివిధ సంస్థలు
- ప్రతి నెలా ఓ ఆదివారం స్వచ్ఛంద సంస్థల సహకారంతో బీచ్ క్లీనింగ్
- ఆరు నెలల్లో 182.2 టన్నుల చెత్త సేకరణ

సాగరతీర స్వచ్ఛత లోగో



సాగరతీర స్వచ్ఛతని ప్రతిబింబించేలా మానవహారం

సాక్షి, విశాఖపట్నం: విశాఖ సాగర తీరం అంటే.. ఇష్టపడని వారంటూ ఎవరూ ఉండరు. ఎందరు ప్రముఖులు ఎన్నిసార్లు వచ్చినా.. తీరం అందాన్ని చూసిన ప్రతిసారీ మంత్రముగ్ధులైపోతుంటారు. బీచ్ రోడ్డులో విహరిస్తూ.. అలల సవ్వడితో ఊసులాడుతూ మైమరచిపోతుంటారు. దేశ విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తున్న విశాఖ బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు కలెక్టర్ మల్లికార్జున సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో పర్యాటక శాఖ చేపట్టిన బీచ్ దత్తత కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పలు కార్పొరేట్ సంస్థలు ముందుకొచ్చాయి. 5.90 కిలోమీటర్ల మేర బీచ్ పరిరక్షణ బాధ్యతలను తీసుకున్నాయి. దీంతో పాటు ప్రతి నెలా ఓ ఆదివారం స్వచ్ఛంద సంస్థల సహకారంతో బీచ్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తూ.. సాగరతీరాన్ని స్వచ్ఛ తీరంగా మారుస్తున్నారు.

అడాప్ట్ ఏ పోర్షన్ ఆఫ్ బీచ్ పేరుతో సాగర తీరాన్ని దత్తత తీసుకునే కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే తొలిసారిగా విశాఖపట్నంలో శ్రీకారం చుట్టారు. కోస్టల్ బ్యాటరీ ప్రాంతం నుంచి భీమిలి వరకు ఉన్న ప్రాంతంలో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను భాగాలుగా విభజించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో ఆ బీచ్ భాగాల నిర్వహణ కొనసాగేలా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇప్పటికే 5.9 కిలోమీటర్ల మేర బీచ్ దత్తత తీసుకునేందుకు పలు సంస్థలు కలెక్టర్ డా.మల్లికార్జున ఆధ్వర్యంలో బీచ్ నిర్వహణ కమిటీతో ఒప్పందం చేసుకున్నాయి.



బీచ్ శుభ్రతలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు(ఫైల్)

దత్తత అంటే.. బోర్డులు మాత్రమే కాదు

దత్తత తీసుకోవడం అంటే బీచ్‌లో బోర్డులు పాతేసి.. ఊరుకోవడం కాదు. కలెక్టర్ రూపొందించిన ఒప్పంద హామీ పత్రంలోని ప్రతి పాయింట్‌ను అమలు చేసేలా చర్యలు చేపట్టాల్సిందే. దత్తత తీసుకున్న బీచ్ పరిధిలోని చెత్త లేకుండా శుభ్రంగా ఉంచే బాధ్యత ఆ సంస్థదే. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలి. సంస్థ తరఫున బీచ్ క్లీనింగ్ కోసం ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులను నియమించాలి. తీర ప్రాంత రక్షణ, ఉద్యానవనాలు పెంచడం, సుందరీకరణలో భాగంగా ఆయా ప్రాంతాల్లో వ్యర్థాలు, ప్లాస్టిక్ సీసాలు వంటివి సేకరించి కాలుష్య రహితంగా మార్చాలి. ప్రతి 15 రోజులకు ఒకసారి ఆ రెండు వారాల వ్యవధిలో దత్తత తీసుకున్న బీచ్‌లో ఏఏ కార్యక్రమాలు నిర్వహించారు? ఎంత మేర వ్యర్థాలు సేకరించారు? ఇందులో ప్లాస్టిక్ భాగమెంత.? ఎన్ని గంటలు పనిచేశారు.. మొదలైన వివరాలను ఏపీటీడీసీ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణికి అందించాలి. మొత్తం సమాచారాన్ని ఆయన క్రోడీకరించి కలెక్టర్‌కు నివేదిక ఇస్తారు. ఏడాది పాటు ఆ బీచ్ పూర్తి బాధ్యతను ఆ సంస్థలే చేపట్టనున్నాయి.

సాగరతీర స్వచ్ఛత పేరుతో...

దత్తత కార్యక్రమంతో పాటు మరిన్ని కార్యక్రమాలతో తీరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు జిల్లా యంత్రాంగం విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కీప్ వైజాగ్ బీచెస్ క్లీన్ పేరుతో కలెక్టర్ డా.మల్లికార్జున 2022 మే 15 నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి నెలా ఓ ఆదివారం ఓ బీచ్ పాయింట్‌ను ఎంపిక చేసుకుని.. విద్యార్థులు, స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ అధికారులతో కలిసి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఆరు నెలల కాలంలో 7 సార్లు కార్యక్రమాన్ని నిర్వహించగా.. మొత్తం 182.2 టన్నుల వ్యర్థాలు సేకరించారు. ఆగస్టు 26న మెగా బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించి.. ఒక్కరోజే 75 టన్నుల వ్యర్థాలు సేకరించి డంపింగ్ యార్డులకు తరలించారు.

శుభ్రతకు సహకరించండి



దేశ విదేశీ పర్యాటకులను ఆకట్టుకునే విశాఖపట్నం బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచి.. పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. అందుకే తీరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టిన దత్తత కార్యక్రమానికి ఆయా సంస్థల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇప్పటికే కొన్ని సంస్థలు దత్తత తీసుకున్న బీచ్‌ల పరిధిలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. సాగర తీర స్వచ్ఛత కార్యక్రమంలోనూ వేలాది మంది పాల్గొంటున్నారు. టన్నుల కొద్దీ వ్యర్థాలు సేకరించి.. బీచ్ పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాం. పర్యాటకులు కూడా బీచ్‌లో వ్యర్థాలు వేయకుండా శుభ్రంగా ఉంచాలి. నగరప్రజలంతా బీచ్ శుభ్రతలో భాగస్వాములు కావాలి.

– డా.ఎ.మల్లికార్జున, కలెక్టర్

బీచ్ దత్తత తీసుకున్న సంస్థల వివరాలివీ....

బీచ్‌పేరు	ప్రాంతం	బీచ్ పొడవు	దత్తత తీసుకున్న సంస్థ	దత్తత తీసుకున్న విస్తీర్ణం
గోకుల్‌పార్క్ బీచ్	కోస్టల్ బ్యాటరీ నుంచి నోవాటెల్	930 మీటర్లు	సౌత్ ఏసియన్ ఎల్‌పీజీ	930 మీటర్లు
ఆర్‌కే బీచ్	నోవాటెల్ డౌన్ నుంచి సబ్‌మెరైన్	1.40 కిమీ	విశాఖపట్నం పోర్టు అథారిటీ	800 మీటర్లు
			కలెక్టరేట్	270 మీటర్లు
			నగర పోలీసులు	330 మీటర్లు
సబ్‌మెరైన్ ఏరియా	సబ్ మెరైన్ నుంచి ఆల్ ఎబిలిటీ పార్క్ వరకు	1.00 కిమీ	గెయిల్	1.00 కిమీ
పెదజాలారి పేట బీచ్	వాల్తేరు బస్టాప్ నుంచి లాసన్స్‌బే బీచ్ పార్కు	0.60 కిమీ	ఫోర్‌పాయింట్స్ షెర్టాన్	0.60 కిమీ
జోడుగుళ్ల పాలెం బీచ్	తెన్నేటి పార్కు నుంచి జోడుగుళ్ల పాలెం వ్యూపాయింట్ వరకూ	0.90 కిమీ	అటవీ శాఖ	0.90 కిమీ
సాగర్ నగర్ బీచ్	జూ బ్యాక్ గేట్ నుంచి హోటల్ దీ కబానా	0.80 కిమీ	హెచ్‌పీసీఎల్	0.80 కిమీ
భీమిలి బీచ్	భీమిలి బీచ్	0.80 కిమీ	డివీస్	600 మీటర్లు
			నోవాటెల్	200 మీటర్లు

విభిన్న వాతావరణం

- ఉదయం మంచు ముసుగు
- పగలు ఉక్కపోత.. రాత్రి కానరాని చలి
- పెరుగుతున్న పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు
- సాధారణం కంటే 2–4 డిగ్రీలు అధికంగా నమోదు
- ఈశాన్య, తేమ గాలుల కలయికతో ఏర్పడుతున్న పొగమంచు
- కొద్దిరోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం



విశాఖ నగరంలో ఆవరించిన పొగమంచు

సాక్షి, విశాఖపట్నం: విశాఖలో కొద్దిరోజుల నుంచి విభిన్న వాతావరణం కొనసాగుతోంది. ఉదయం మంచు ముసుగు తొడుక్కుంటోంది. పగలంతా ఉక్కపోత పోస్తోంది. రాత్రి వేళ చలి ప్రభావం కనిపించకుండా పోతోంది. శీతాకాలంలో ఇలాంటి అరుదైన వాతావరణ పరిస్థితి నెలకొనడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. సాధారణంగా నవంబర్ నుంచి మొదలయ్యే శీతాకాలం డిసెంబర్ మూడో వారానికి తీవ్రరూపం దాల్చి గజగజ వణికిస్తుంది. జనవరి ఆఖరి దాకా చలి తీవ్రత కొనసాగుతుంది. రాత్రే కాదు.. పగలు కూడా చలిగాలుల ప్రభావం ఉంటుంది. రాత్రి సమయంలో దుప్పట్లు, కంబళ్లు, రగ్గులు వంటివి కప్పుకున్నా చలిని తట్టుకోవడం కష్టంగా అనిపించేది. పగటి వేళ కూడా జర్కిన్లు, కోట్లు వేసుకొనే బయటకు వెళ్లాల్సి వచ్చేది. చలి నుంచి ఉపశమనం పొందడానికి తలకు మఫ్లర్లు, ముఖానికి స్కార్ఫ్‌లు ధరించిన వారే ఎక్కడ చూసినా కనిపించే వారు. కానీ కొద్ది రోజుల నుంచి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటోంది. పగటి (గరిష్ట) ఉష్ణోగ్రతలు 30–34 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. అలాగే రాత్రి (కనిష్ట) ఉష్ణోగ్రతలు 20–23 డిగ్రీల మధ్య రికార్డవుతున్నాయి. ఇవి సాధారణంకంటే 2–4 డిగ్రీలు అధికం. దీంతో విశాఖలో ఎక్కడా చలి ఛాయలే కనిపించడం లేదు. అసలు శీతాకాలంలో ఉన్నట్టే అనిపించడం లేదు. ప్రస్తుతం పగటి, రాత్రి వేళల్లో మార్చి నెలలో ఉన్న అనుభూతి కలుగుతోంది.

వీడని పొగమంచు

మరోవైపు కొద్ది రోజుల నుంచి పొగమంచు ఆవరిస్తోంది. అర్ధరాత్రి మొదలైన పొగమంచు తెల్లవారుజాము సమయానికి తీవ్రతరం అవుతోంది. అది ఉదయం 9–10 గంటల వరకు కొనసాగుతోంది. దీంతో రోడ్లపై వెళ్లే వాహన చోదకులకు ఇబ్బంది తలెత్తుతోంది. సూర్యోదయమై గంటలు గడుస్తున్నా భానుడి దర్శనం కలగడం లేదు. కొన్నాళ్లుగా ఈశాన్య గాలులకు సముద్రంపై నుంచి వీస్తున్న తేమ గాలులు తోడవుతున్నాయి. ఫలితంగా పొగమంచు ఏర్పడుతోందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి ఒకరు 'సాక్షి'కి చెప్పారు. విశాఖలో పొగమంచు మరికొన్నాళ్లు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. కాగా శనివారం నుంచి ఉత్తర గాలులు వీస్తున్నాయి. ఇటు ఈశాన్య గాలులు, అటు ఉత్తర గాలుల ప్రభావంతో కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

విశాఖలో ఉష్ణోగ్రతల నమోదు ఇలా..

తేదీ	గరిష్ఠం	కనిష్ఠం
25.12.22	32	19
26.12.22	31	21
27.12.22	31	21
28.12.22	34	23
29.12.22	33	22
30.12.22	30	22
31.12.22	30	22

ప్రైవేట్ కాలేజీల గుర్తింపునకు ఫీజు గడువు పెంపు

ఆరిలోవ(విశాఖ తూర్పు): జిల్లాలోని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ కళాశాలలు 2023–24 విద్యా సంవత్సరానికి గుర్తింపునకు గాను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎఫిలియేషన్ ఫీజు చెల్లించేందుకు ఈనెల 4 వరకు గడువు పెంచినట్లు ఆర్‌ఐవో ఆర్.సత్యనారాయణ తెలిపారు. దరఖాస్తులు చేసుకునేందుకు మాత్రం ఈనెల 10 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. దీంతో పాటు సెకండ్ లాంగ్వేజ్ ఓన్ రిస్క్, ఏఎన్‌టీసీ అడ్మిషన్లు, రీ అడ్మిషన్ల అనుమతి కోసం ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

తీరానికి కొట్టుకొచ్చిన డాల్ఫిన్ మృతదేహం



రుషికొండ బీచ్‌లో డాల్ఫిన్ మృతదేహం

కొమ్మాది: ప్రముఖ పర్యాటక ప్రాంతమైన రుషికొండ తీరానికి శనివారం డాల్ఫిన్ మృతదేహం ఒకటి కొట్టుకొచ్చింది. అదేవిధంగా ఇక్కడి సముద్రం మధ్య భాగంలో మరికొన్ని డాల్ఫిన్ మృతదేహాలు తేలియాడినట్లు స్థానిక మత్స్యకారులు తెలిపారు.

లింగ వివక్షపై ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయబాబు, అధ్యాపక బృందం

మద్దిలపాలెం (విశాఖ తూర్పు): దీన్ దయాల్ అంత్యోదయ యోజన – జాతీయ జీవనోపాధి మిషన్‌లో భాగంగా లింగ వివక్షపై డాక్టర్ వి.ఎస్.క్రిష్ణా కళాశాలలో ముగ్గుల పోటీలు శనివారం నిర్వహించారు. గత నాలుగు వారాలుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజున బాల్య వివాహాలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు, గృహ హింసపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు చక్కని ముగ్గులు వేసి ఆలోచింపజేశారు. సమాజానికి చక్కని సందేశాన్ని ఇచ్చే విధంగా రంగోలి రంగరించి ఆకట్టుకున్నారని ప్రిన్సిపాల్ కొనియాడారు. మహిళా సాధికారత కన్వీనర్ పి.వాణి, వైస్ ప్రిన్సిపాల్ పి.జయ, ఎన్ఎస్ఎస్ అధికారులు వి.రత్నభారతి, పోలా ఉమామహేశ్వరరావు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

- నేడు, రేపు దర్శన వేళల పెంపు
- కొండపైకి వాహనాలకు అనుమతి నిలిపివేత
- ఉదయం 3 గంటల నుంచి 7 వరకు వీఐపీ దర్శనాలు



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్ కంపార్ట్‌మెంట్స్

కొమ్మాది: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు పూర్తయ్యాయని ఏఈవో యు.రమేష్ తెలిపారు. ఆదివారం నూతన సంవత్సరం, సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా సుమారు 80 వేల మంది శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు భారీ స్థాయిలో చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రొటోకాల్ పరిధిలోకి వచ్చే ప్రముఖులకు (వీఐపీ, వీవీఐపీ) ఈ రెండు రోజులు తెల్లవారుజామున 3 గంటల నుంచి 7 వరకు దర్శనాలు కల్పించనున్నామని తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా వాహనాలను కొండ దిగువనే నిలిపివేయాలని, కొండపైకి అనుమతి లేదని తెలిపారు. అదేవిధంగా భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్ కంపార్టుమెంట్స్, తాగునీరు, అగ్నిమాపకదళం, జీవీఎంసీ, రెవెన్యూ, పోలీసు అధికారులతోపాటు, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు సహకరించాలని ఆయన కోరారు.

రేపే అప్పన్న ఉత్తరద్వార దర్శనం

- ఉదయం 5 నుంచి ఉదయం 10 గంటల వరకు దర్శనం
- 70 వేల మంది భక్తులు వస్తారని అంచనా
- భక్తులంతా మాస్కులు ధరించాలి



విద్యుత్ దీపాల వెలుగులో ఉత్తర రాజగోపురం

సింహాచలం: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి ఉత్తరద్వార దర్శనం (వైకుంఠద్వార దర్శనం) అందజేయనున్నారు. శ్రీదేవి, భూదేవి సమేతుడై వైకుంఠనారాయణుడిగా ఆలయ ఉత్తరాజ గోపురంలో కొలువుదీరనున్నాడు. ఉదయం 5 నుంచి ఉదయం 10 గంటల వరకు మాత్రమే భక్తులకు స్వామి ఉత్తరద్వార దర్శనం లభించనుంది. సామాన్య భక్తులకే పెద్దపీట వేస్తూ ఈ సారి ఏర్పాట్లు చేస్తున్నారు. దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని దేవస్థానం ఈవో వి.త్రినాథరావు సూచించారు.

తెల్లవారుజాము నుంచే వైదిక కార్యక్రమాలు

పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి ఆలయ అర్చకులు సోమవారం తెల్లవారుజామున ఒంటి గంటకు స్వామిని సుప్రభాతసేవతో మేల్కొలిపి ఆరాధన నిర్వహిస్తారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామికి వైకుంఠనారాయణుడి అలంకరణ చేసి శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో సహా పల్లకిలో వేంజేంపచేస్తారు. ఆలయ బేడా మండపంలో తెల్లవారుజామున 3.30 గంటల నుంచి అయ్యవారి సేవ(తిరువీధి) నిర్వహిస్తారు. తదుపరి స్వామిని ప్రధాన ఆలయ ఉత్తరద్వారం వద్దకు తీసుకొచ్చి ఆయనపై ఉండే మేలిముసుగు తొలగిస్తారు. ఆదినుంచీ వస్తున్న సంప్రదాయం ప్రకారం ఉత్తరద్వారంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్తకు తొలిదర్శనాన్ని అందజేస్తారు. అనంతరం అక్కడి నుంచి స్వామిని తీసుకెళ్లి ఆలయ ఉత్తర రాజగోపురంలో వేంజేంపచేస్తారు. ఉదయం 5గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు ఉత్తరరాజగోపురంలోనే భక్తులకు ఉత్తరద్వార దర్శనాన్ని కల్పిస్తారు. అనంతరం స్వామికి సింహగిరి మాడ వీధిల్లో తిరువీధి నిర్వహిస్తారు. అలాగే ఆరోజు ఉదయం 3గంటలకు సింహగిరి మెట్లపంక్తికి దీపోత్సవం నిర్వహించనున్నారు.

ఉదయం 5 గంటల నుంచే టిక్కెట్లు విక్రయం

ముక్కోటి ఏకాదశిరోజుని పురస్కరించుకుని సోమవారం ఉదయం 5గంటల నుంచి పదిగంటల వరకు మాత్రమే రూ.500 ప్రత్యేక టిక్కెట్లు విక్రయం జరపనున్నారు. సింహగిరిపై ఉన్న పాత విచారణ కార్యాలయంలో టిక్కెట్లు విక్రయాలు జరుపుతామని దేవస్థానం ఈఓ త్రినాథరావు పేర్కొన్నారు.

నీలాద్రిగుమ్మం వద్ద నుంచే లఘు దర్శనం

ఉత్తరరాజగోపురంలో స్వామిని దర్శించుకున్న అనంతరం స్వామివారి మూలవిరాట్ దర్శనానికి వెళ్లే భక్తులందరికీ నీలాద్రిగుమ్మం వద్ద నుంచే లఘు దర్శనం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. కేవలం ముఖ్య అతిథులకు మాత్రమే అంతరాలయంలోకి ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఆరోజు అంతరాలయ పూజలను రద్దు చేసినట్టు తెలిపారు.

రాత్రి 7గంటల వరకే దర్శనాలు

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం రాత్రి 7గంటల వరకే స్వామివారి మూలవిరాట్ దర్శనం లభిస్తుంది. భక్తులంతా ఈవిషయాన్ని గమనించాలని కోరారు.

125 మందితో పోలీస్ బందోబస్తు

ముక్కోటిని పురస్కరించుకుని 125 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు గోపాలపట్నం లా అండ్ ఆర్డర్ సీఐ సతీష్‌కుమార్ తెలిపారు.

విశేషంగా ఏర్పాట్లు

- ముక్కోటి ఏకాదశి ఉత్సవాన్ని సింహాచలం దేవస్థానం, పోలీస్, జీవీఎంసీ, మెడికల్ అండ్ హెల్త్, ఫైర్, ఆర్టీసీ, ఏపీఈపీడీసీఎల్, 108 సర్వీసెస్ తదితర శాఖల సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి 70వేల మంది భక్తులు వస్తారని అంచనా.
- 21 వేల మంది భక్తులు ఒకేసారి వేచి ఉండేలా 25వేల రన్నింగ్ ఫీట్ మేర ఉచిత దర్శనం క్యూ, 100, 300 రూపాయల దర్శనక్యూలు, 500 రూపాయల ఉత్తరద్వార దర్శనం ప్రత్యేక క్యూలను ఏర్పాటు చేశారు.
- ఉత్తరరాజగోపురం ఎదురుగా ఉన్న క్యూలైన్లలో నడుస్తూనే పదిహేను నిమిషాలపాటు స్వామిని భక్తులు తిలకించే విధంగా ఏర్పాట్లు చేశారు.
- ప్రధాన రాజగోపురం, ఉత్తర రాజగోపురం, ప్రధాన దేవాలయానికి ప్రత్యేక పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణ చేస్తున్నారు.
- ప్రోటోకాల్ వీవీఐపీలకు కోసం ఉత్తరరాజగోపురం ఎదురుగా ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేస్తున్నారు.
- కేవలం లడ్డు ప్రసాదాన్ని మాత్రమే విక్రయాలు జరపనున్నారు. సుమారు లక్ష లడ్డులను విక్రయాలకు సిద్ధం చేస్తున్నారు.
- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులందరికీ దక్షిణ రాజగోపురం నుంచి శ్రీగోకులంకి వెళ్లే మార్గంలో ఉచిత ప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నారు.అలాగే అన్నదాన భవనంలో పొంగలి, ముక్కల పులుసుని అన్నప్రసాదంగా అందించే ఏర్పాటు చేస్తున్నారు.
- పలు ప్రదేశాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. దేవస్థానం అంబులెన్స్‌తో పాటు 108 అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచుతున్నారు.
- కొండదిగువ నుంచి సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు దేవస్థానం, ఆర్టీసీ బస్సులు ప్రారంభమవుతాయి.రాత్రి 7గంటల వరకే బస్సులను, ఇతర వాహనాలను సింహగిరిపైకి అనుమతిస్తారు. ఆ తర్వాత ఏవాహనాన్ని అనుమతించరు.
- పలు స్వచ్ఛంధ సంస్థలు, సేవకుల సేవలను కూడా ఉత్సవంలో వినియోగించుకునేందుకు నిర్ణయం తీసుకున్నారు.
- సింహగిరిపై ప్రస్తుతం ఉన్న 224 రెగ్యులర్ సీసీ కెమెరాలతో పాటు మరో 34 అదనంగా ఏర్పాటు చేస్తున్నారు.
- ఉత్సవం జరిగే ఉత్తరరాజగోపరం వద్ద ఒకటి, మాడవీధిల్లోని భక్తుల క్యూల్లో రెండు ఎల్‌సీడీ స్క్రీన్‌లు ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నారు.
- 16 ఫైర్ సేఫ్టీ సిలెండర్లు అందుబాటులో ఉంచారు. అగ్నిమాపకశకటాన్ని అందుబాటులో ఉంచుతున్నారు.
- ఆలయ రాజగోపురం వద్ద ఉన్న వేదికపై ఉదయం 4గంటల నుంచి ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.
- భక్తుల వాహనాలను కొండదిగువనే నిలుపుచేసేందుకు ట్రాఫిక్ పోలీసలు నిర్ణయం తీసుకున్నారు.

కొత్తగా 261 పింఛన్ల మంజూరు

కశింకోట : మండలానికి వైఎస్సార్ పింఛన్ల కానుక కింద కొత్తగా 261 పింఛన్లు మంజూరైనట్లు ఎంపీపీ కలగా లక్ష్మి తెలిపారు. కశింకోటకు 62, తాళ్లపాలెంకు 14, సచివాలయాల వారీగా అమీన్‌సాహెబ్‌పేటకు 23, అచ్చెర్లకు 7, బయ్యవరంకు 10, చింతలపాలెంకు 15, ఈ. చౌడువాడకు 14, జి.భీమవరానికి 17, జమాదులపాలేనికి 19, కొత్తపల్లికి 6, నూతలగుంటపాలేనికి 16, తేగాడకు 5, తీడకు 8, ఉగ్గినపాలేనికి 19, వెదురుపర్తికి 10, జెట్టపురెడ్డితునికి 16 పింఛన్లు మంజూరయ్యాయన్నారు.

వైకుంఠ ఏకాదశి పూజలకు ఏర్పాట్లు

కశింకోట : మండలంలోని నరసింగబిల్లిలో వెలసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరి 2న వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించడానికి సన్నాహాలు చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధి మజ్జి ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా సంప్రదాయంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు

కశింకోట: మండలంలోని చర్చిలను నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆదివారం ప్రార్థనలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. కశింకోటలోని పురాతన ఆంధ్ర కల్వరి బాప్టిస్టు చర్చి, షాలెం మందిర్, గవరపేట, సత్తెమ్మ కాలనీ, హౌసింగ్ కాలనీల్లోని చర్చిలు, బయ్యవరం, జమాదులపాలెం, తేగాడ, విసన్నపేట, పరవాడపాలెం, ఉగ్గినపాలెం, తాళ్లపాలెం, కొత్తపల్లి, నరసింగబిల్లి, నూతలగుంటపాలెం, ఏనుగుతుని, ఎఎస్ పేట, అచ్చెర్ల, చెరకాం, తీడ, కన్నూరుపాలెం, జి. భీమవరం, తదితర గ్రామాల్లో ఉన్న చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

తైక్వాండో పోటీల్లో వరుణ్‌కుమార్ ఘనత

కశింకోట: కశింకోటలోని డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థి వరుణ్‌కుమార్ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో రజత పతకాన్ని సాధించారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఎస్‌జీటీ జరిగిన పోటీల్లో 14 ఏళ్లలోపు విభాగంలో 29 కిలోల విభాగంలో పతకాన్ని సాధించినట్లు హెచ్‌ఎం ఎ.శ్రీధర్‌రెడ్డి, పీడీ వేదుల ప్రభాకరరావు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలో స్వర్ణ పతకం పొందాడన్నారు. ఈ సందర్భంగా వరుణ్‌కుమార్‌ను వారితో పాటు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బి.దీప, కోచ్ డివి రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 101 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్–18 యూనిట్లు, ఏ నెగిటివ్–2 యూనిట్లు, బీ పాజిటివ్–12 యూనిట్లు, బీ నెగిటివ్–3 యూనిట్లు, ఓ పాజిటివ్–58 యూనిట్లు, ఓ నెగిటివ్–2 యూనిట్లు, ఏబీ పాజిటివ్ –6 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9182834480)ను సంప్రదించవచ్చు.

నవ వసంతంలోనూ సంక్షేమ పథం

- ఉత్సాహంగా కొత్త సంవత్సర వేడుకలు
- కేక్ కట్ చేసిన మంత్రి అమర్‌నాథ్


కశింకోట పంచాయతీ కార్యాలయంలో న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేస్తున్న మంత్రి గుడివాడ


నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేస్తున్న జానకీరామరాజు


ఆస్క్ కళాశాలలో న్యూ ఇయర్ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కశింకోట : కశింకోట పంచాయతీ కార్యాలయంలో శనివారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ, సచివాలయాల సిబ్బంది, గ్రామ వలంటీర్ల సమక్షంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నూతన సంవత్సరంలో అంతా సుఖ శాంతులతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. మంత్రి అమర్‌నాథ్‌కు వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు పూలమాల వేసి దుశ్శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, గ్రామ వలంటీర్లు తదితరులు కూడా సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీరికి స్వీట్ పాకెట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ మంత్రి జయరజని, వైఎస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ఎన్.రమేష్; అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, అనకాపల్లి పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మందపాటి జానకిరామ రాజు, అనకాపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జాజుల రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్, తహసీల్దార్ బి.సుధాకర్, ఎంపీడీవో కొంకి అప్పారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పావని, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ అవార్డు సాధించాలి

అనకాపల్లిటౌన్ : నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా జీవించాలని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు అన్నారు. స్థానిక ఉడ్‌పేట ప్రభుత్వ పాఠశాలలో జీవీఎంసీ పారిశుధ్య కార్మికుల ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్‌క ట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది స్వచ్ఛభారత్‌లో అనకాపల్లి జోన్ ప్రథమస్థానం వచ్చే విధంగా పారిశుధ్య కార్మికులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ వైద్యశాఖ అధికారిణి కె.రజని, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్క్ కళాశాలలో న్యూ ఇయర్ వేడుకలు

అనకాపల్లి రూరల్ : స్థానిక ఆస్క్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి రోజూ చదువుకు సంబంధించిన పుస్తకాలతో పాటు, జనరల్ నాలెడ్జ్‌ను పెంచే ఇతర పుస్తకాలను కూడా చదవడం అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా చేయాలని సూచించారు. కొత్త ఆలోచనతో కొత్త సంవత్సరంలో అందరూ ముందుకుసాగి విజయం సాధించాలన్నారు. కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు.

కశింకోట అభివృద్ధికి అండగా ఉంటా..


కశింకోటలో సంక్షేమ పథకాల ప్రతులను లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి అమర్‌నాథ్


చిన్నారిని ఎత్తుకొని లాలిస్తున్న మంత్రి అమర్‌నాథ్

కశింకోట : రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కోరారు. కశింకోటలోని 3వ సచివాలయ పరిధిలోని రెల్లి వీధి,మేదర వీధి, కనకమహాలక్ష్మి వీధుల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రతులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల నుంచి విశేష ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. ఈ జనవరి నుంచి పింఛన్ల సొమ్మును రూ.2500 నుంచి రూ.2750కి పెంచుతున్నట్లు తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఇంకా అర్హులుంటే సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అందిస్తారన్నారు. కశింకోట గ్రామంలో సుమారు కోటిన్నర రూపాయలతో మురుగుకాలువలు, సిమెంటు రోడ్లు నిర్మించామన్నారు. సంక్రాంతిలోగా కశింకోట–వెదురుపర్తి గ్రామాల మధ్య రూ.కోటి 85 లక్షలతో చేపట్టిన తారు రోడ్డు పునఃర్నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించడానికి కృషి చేస్తామన్నారు. శారదానదిపై గవరపేటలో నిలిచిన వంతెన నిర్మాణ పనులను త్వరలోనే మొదలుపెడతామన్నారు. సంతబయల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, సర్పంచ్ మంత్రి జయరజని, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్నయ్యనాయుడు, ఆర్ఈసీఎస్ మాజీ డైరెక్టర్ పెంటకోట శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, అనకాపల్లి పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, పార్టీ అనకాపల్లి మండల అధ్యక్షుడు జాజుల రమేష్, ఉప సర్పంచ్ నడిపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు మలసాల కిషోర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మంత్రి పీటర్ వైజ్‌మెన్, ఎంపీడీవో కొంకి అప్పారావు, తదితర అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణానికి నూతన సంవత్సర ఆగమన శోభ


అమ్మకానికి సిద్ధంగా పుష్పగుచ్ఛాలు


నోరూరించే కేక్‌లు


ప్రైవేటు స్కూల్లో గ్రీటింగ్‌కార్డ్స్‌తో చిన్నారులు

అనకాపల్లిటౌన్ : పట్టణానికి నూతన సంవత్సర ఆగమన శోభ శనివారం సంతరించుకుంది. రాత్రి 12 గంటల సమయం దాటిన తర్వాతే స్నేహితులు, కుటుంబాలు కేక్ కట్ చేసి ఈ ఏడాదంతా తీపికి చిహ్నంగా మారాలని కోరుకుంటూ తీయదనాన్ని పంచుకునేందుకు స్థానికంగా ఉన్న పలు ఆకృతుల్లో తయారు చేసిన కేక్‌లు జోరుగా అమ్ముడిపోతున్నాయి. మహిళామణులు తమ ఇళ్ల ముందు రంగు రంగులతో రంగవల్లులు అలరించేందుకు పలువురు చిన్నితరహా వ్యాపారులు రంగులను అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. రాజకీయ నేతలు, అధికారులకు హ్యాపీ న్యూఇయర్ చెప్పేందుకు పలు పుష్పగుచ్ఛాలు స్థానికులను ఆకర్షిస్తూనే అమ్మకాలు సాగిపోతున్నాయి. మరోపక్క మిఠాయి దుకాణాలు కొనుగోలుదార్లతో కిక్కిరిసిపోయాయి.

హ్యాపీ కిడ్స్‌లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు స్థానిక జార్జిక్లబ్ ఎదురుగా ఉన్న బాలాజీ దాస్‌వీధి హ్యాపీకిడ్స్ ప్లేస్కూల్లో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. చిట్టిపొట్టి చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి స్కూల్‌కు చేరుకున్నారు. కరస్పాండెంట్ శేశెట్టి గిరీష్‌కుమార్‌కు హ్యాపీన్యూఇయర్ చెబుతూ గ్రీటింగ్‌కార్డ్స్ అందజేశారు. ఒకొరికొకరు గ్రీటింగ్‌కార్డ్స్ పంచుతూ ఆనందంగా గడిపారు.

గవరపేట వెంకన్నకు పెళ్లిరాట


నరసింహస్వామి అవతారంలో వేంకటేశ్వర స్వామి


కశింకోటలోని గవరపేటలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవానికి పెళ్ల రాట వేసిన భక్తులు

కశింకోట: కశింకోటలోని గవరపేటలో వెలసి ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పెళ్లి రాట ఉత్సవం ఘనంగా జరిగింది. జనవరి 2న వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పెద్ద ఎత్తున స్వామి వారి కల్యాణోత్సవం జరగనుంది. దీనిలో భాగంగా సంప్రదాయంగా పెళ్లి రాట వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడు చెట్టు కొమ్మను తెచ్చి దానికి పసుపు రాసి బొట్లు పెట్టి వేద మంత్రోశ్చరణల నడుమ పెళ్లి రాటగా నిలిపారు. పూజలు చేశారు. ఇదిలా ఉండగా ఇక్కడ జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా వేంకటేశ్వరస్వామిని విష్ణుమూర్తి దశ అవతారాల్లో నాలుగవదిగా నరసింహస్వామి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ కమిటీ ధర్మకర్త భీశెట్టి దుర్గానాగేశ్వరరావు, చైర్మన్ భీశెట్టి కల్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళా భక్తులు ఎక్కువగా పాల్గొన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఈవో, సీఐ తదితరులు

అనకాపల్లిటౌన్ : దేమునిగుమ్మం వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 2న జరిగే ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను ఆలయ ఈవో జి.వి.రమాబాబు, పట్టణ సీఐ దాడి మోహనరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రమాబాబు మాట్లాడుతూ ఏకాదశిరోజున స్వామివారిని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖాధికారులు దర్శించుకోవడంతో పాటు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయనున్నారని, ఈమేరకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జేజిబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం


అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్ : గవరపాలెం శ్రీ సంతోషి మాత అమ్మవారి 46వ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని రత్నాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిదానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదన్నారు. యువత చదువుతో పాటు దైవభక్తి కలిగి ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో 80,81 వార్డుల వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జులు కొణతాల భాస్కర్, పీలా రాంబాబు, నాయకులు పీలా శ్యామ్, విల్లూరి ప్రసాద్, పి.గోపి, కొణతాల గోవింద్, ఇంద్రకుమార్ పాల్గొన్నారు.

అంబులెన్స్ డ్రైవర్‌కు ప్రభుత్వ విప్ పరామర్శ


శివశంకర్‌తో మాట్లాడుతున్న కరణం ధర్మశ్రీ

అనకాపల్లిటౌన్ : కడుపునొప్పితో స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో చికిత్స పొందుతున్న చోడవరం మండలం గంధవరం గ్రామానికి చెందిన ఎస్.శివశంకర్(అంబులెన్స్ డ్రైవర్)ను ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా శివశంకర్‌కు మెరుగైన వైద్యం అందించాలని అక్కడే ఉన్న వైద్యులకు ప్రభుత్వ విప్ ఆదేశించారు.